కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వ శాఖ

# కాకినాడలోని ఈఎస్ఐసీ హాస్పిటల్‌లో రిక్రూట్‌మెంట్‌లో అవినీతి జరిగిందన్న ఆరోపణలను ఖండించారు

Posted On: 10 JUN 2024 6:44PM by PIB Hyderabad

ఈఎస్ఐ కాకినాడ ఆస్పత్రిలో తాత్కాలిక ఉద్యోగాల భర్తీలో అవినీతి జరిగిందని ఇటీవల స్థానిక న్యూస్ ఛానల్స్ మరియు స్థానిక ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన వార్తా కథనానికి సంబంధించి, ఈఎస్ఐసీలో పారదర్శకంగా మెరిట్ ప్రాతిపదికన రిక్రూట్‌మెంట్లు జరుగుతున్నాయని స్పష్టం చేయడమైనది.

కాకినాడలోని ESIC హాస్పిటల్‌లో తాత్కాలిక ఉద్యోగస్తులను (స్కిల్డ్/సెమీ స్కిల్డ్/అన్‌స్కిల్డ్) కేంద్ర ప్రభుత్వం యొక్క GeM పోర్టల్ ద్వారా తగిన విధానాన్ని అనుసరించి అర్హత కలిగిన ఏజెన్సీని పారదర్శకంగా ఎంపిక చేసి, తద్వారా, తాత్కాలిక ఉద్యోగస్తుల పోస్టులను భర్తీ చెయ్యడం జరిగింది.

ఈ ఎంపిక ప్రక్రియలో బయటి వారి ప్రభావం లేదా పాత్ర ఏమీ లేదని మరియు కాకినాడలోని ఇఎస్ఐసి హాస్పిటల్‌లో రిక్రూట్‌మెంట్‌లో అవినీతి ఆరోపణలు నిజం కావని తెలియజేస్తూ, ఈ ఆరోపణలు కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే చేసినట్లు అనిపిస్తుందని స్పష్టం చేయబడింది. ESIC, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ, అర్హత కలిగిన ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని ఎంపిక చేయబడ్డ ప్రక్రియలో అన్ని నియమాలు/విధానాలను పాటించేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

***

(Release ID: 2023801) Visitor Counter : 150

Read this release in: English